94931 70689 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18




# రాజధాని వార్తలు

Voice of Voiceless




అమరావతి సంపుటి : 3 సంచిక 29, పేజీలు 4 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 9- ఆదివారం 15 ఏప్రిల్, 2018


చరిత్ర సృష్టించిన ఏప్రిల్ 6


హక్కుల పోరాట యోధ బ్రౌన్ మృతి



అంబేద్కర్ అందరివాడు

# ఎండలు భగభగ...

## పెరుగుతున్న ఉష్ణోగ్రతలు... జాగ్రత్తలే శరణ్యం రెంటచింతలలో 40 డిగ్రీలు నమోదు..

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** వేసవి వచ్చేసింది. భానుడి భగభగలు మొదలు అయ్యాయి. మార్చి నెల అంటే మండే వేసవికి తలుపులు తెరచినట్టే. ఈ ఏడాది ఏప్రిల్ తొలి వారమే గరిష్ట స్థాయిని తలపించే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సగటు ఉష్ణోగ్రతలను దాటుకుని గరిష్టస్థాయి ఎండ తాకిడిని అనుభవించే స్థితి నెలకొంది. ముఖ్యంగా శని, ఆదివారాలలో నమోదైన ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే అదనంగా ఉండటంతో రానున్న వేసవి ఏ స్థాయిలో విజృంభించనుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రెంతచింతలలో గత 10 రోజులనుంచి 35 డిగ్రీలకు తగ్గ కుండా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 40 డ్రిగీల నమోదైంది. ఏప్రిల్‌లో ఈ స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతుంటే మేలో మునుపెన్నడూ లేని ఉష్ణోగ్రతల చవిచూసే అవకాశం స్పష్టంగా కనిపిస్తోందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా ఏప్రిల్ 15 తర్వాత కనీసం 37 నుంచి 40డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయి. గత పదేళ్లలో మార్చిలో గరిష్టంగా నమోదైన ఉష్ణోగ్రత గత ఏడాది 2017లో 37.2 డిగ్రీల సెల్సియస్‌లే అధికం. ఈ స్థాయిని ఈ ఏడాది దాటే అవకాశం ఉన్నట్లు అధికారులు చెప్తున్నారు. గరిష్ట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఇప్పటికే భానుడి ప్రతాపానికి సెగలు వస్తుండగా.. రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింతగా





పెరగనుంది. వడగాలుల తీవ్రతా ఎక్కువే ఉంటుందని, ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు తగు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను వాతావరణశాఖ అధికారులు కోరారు. అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్6 మే నెలల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, ఏప్రిల్ నుంచి జులై వరకు గతంలో కంటే అత్యధిక రోజులు వడగాలులు వీస్తాయని హెచ్చరించారు. మార్చి 1 నుంచే వేసవికాలం మొదలు కాగా.. ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుందని తెలిపింది. వాతావరణ వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు, అధికారులకు తెలియజేస్తామని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. సామాజిక అడవులు, వృక్ష సంపద గణనీయంగా తగ్గిపోవడం, ప్రభుత్వం అభివృద్ధి పేరుతో నిర్మాణాలు, రహదారులు విస్తరించి దశాబ్దాల కాలం నాటి చెట్లు కొట్టివేయడంతో రాజధాని ప్రాంతంలో కూడా ఎండలు మండిపోతున్నాయి. పరిశ్రమలు, వాహనాలు కూడా

- మిగతా 2 లో

# 10 నుంచి 12 వరకు ఆనంద నగరాల సదస్సు




**సంతోష నగరాల సదస్సు 2018 సందర్భంగా రాజధాని వార్తలు ప్రత్యేక అనుబంధాన్ని ప్రచురణ చేస్తున్నాము.**

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఏపీసీఆర్డీఏ సంయుక్తంగా మూడురోజులపాటు ఆనందనగరాల సదస్సును ప్రతిష్టాత్మకంగా నిర్వహించనుంది. సీఐఐ కార్యానిర్వాహక భాగస్వామిగా ఈ కార్యక్రమాన్ని రూపొందించింది. ' హ్యాపీసిటీస్ సమ్మిట్ అమరావతి 2018' పేరుతో 10 నుంచి 12 వరకు మంగళగిరి సీకె కన్వెన్షన్ హాల్‌లో ఈ కార్యక్రమాలు జరుగుతాయి. 21 శతాబ్దపు నగరాల్లో నూతన ఆవిష్కరణలు, విధివిధానాలపై నిపుణులు, ప్రముఖులతో చర్చిస్తారు. 21వ శతాబ్దపు నగరాల్లో సంతోషం నింపేలా హ్యాపీ సిటీస్ నిర్మించాలన్నది ప్రభుత్వ ధ్యేయంగా ఉంది. ఈషాఫౌండేషన్ వ్యవస్థాపకులు సద్గురు మెడిలిన్ సిటీ కౌన్సిలర్ డానియల్ కార్వాలో, షటర్స్ హెల్త్ సీఈవో జాన్ బోయాడ్, సివిక్ వెల్‌బీయింగ్ చీఫ్ జూలీ రస్క్ ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెన్‌లీ, సిటీస్ రైస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మైత్రేయి సిన్హా, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్‌రాజాధ్యక్ష, వరల్డ్ రిసోర్స్ సీఈవో ఓపీ అగర్వాల్, డైరెక్టర్ సిటీస్, ఎగ్జిక్యూటివ్ రేవతి ప్రభు, బెర్నాడ్ వాన్‌లీర్ ఫౌండేషన్ భారత ప్రతినిధి రష్దామజీద్, ల్యాండ్‌స్కేప్‌ఆర్కిటెక్ట్ రేయాన్ సుభిన్, సెంటర్ ఆఫ్ భూటాన్ రీసెర్చ్ తోషోకి జంగ్మో,ఇన్‌స్టిట్యూట్‌ఫర్ ఎక్సెలెన్స్ ఇన్ గవర్నమెంట్ అధ్యక్షురాలు జేన్ వైజ్‌మన్ ఈకార్యక్రమంలో ప్రసంగిస్తారు. ఏప్రిల్ 10న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈకార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఆనందనగర నిర్మాణంలో భాగస్వామ్యులు కానున్నవారు, మేధావులు, విధివిధానరూపకర్తలు, రాజకీయ, సామాజిక ప్రముఖులు,ప్లానర్స్, అర్కిటెక్ట్, డిజైనర్స్ పారిశ్రామిక వేత్తలు పెట్టుబడి దారులు పాల్గొనున్నారు.

# ఎలిమెంటరీస్కూల్లో ఎస్‌ఎంసీ సమావేశం



**రాజధాని ప్రతినిధి, రాయపూడి :** రాయపూడి ప్రాథమిక పాఠశాలలో విద్యాకమిటీ (ఎస్‌ఎంసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎస్‌ఎంసీ ఛైర్మన్ కనమాల రమేష్ అధ్యక్షత వహించగా, ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఈవో జీబీవీ వెంకటరావు,ప్రణాళికా సమన్వయ అధికారి ఎన్ శ్రీనివాసరావు ఏపీవో సమావేశానికి విచ్చేశారు. గుంటూరు సర్వశిక్షా అభయాన్ నుంచి ఈ కార్యక్రమానికి హాజరైన వీరంతా ఎస్‌ఎంసీ సభ్యుల విధినిర్వహణ, పాఠశాల అభివృద్ధి ప్రణాళికలను తెలియచేశారు. ఎస్.ఎమ్.సి సభ్యుల సహకారంతో పాఠశాల దినదినాభివృద్ధి చెందుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. విరాళాల రూపంలో వచ్చిన మొత్తం నగదు, వస్తుసేకరణ కూడా తెలియజేసి అందరికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రధానోపాధ్యాయుడు సమావేశాన్ని ముగించారు.

# సల్మాన్ ఖాన్‌కు బెయిల్ మంజూరు

- బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ కు ఊరట
- రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేసిన జోథ్ పూర్ సెషన్స్ కోర్టు
- ఈరోజు రాత్రికి జైలు నుంచి విడుదల కానున్న సల్మాన్



కృష్ణ జింకల వేట కేసులో బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ కు ఊరట లభించింది. షరతులతో కూడిన బెయిల్‌ని జోథ్‌పూర్ సెషన్స్ కోర్టు మంజూరు చేసింది. రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలని న్యాయమూర్తి ఆదేశించారు. కాగా, బెయిల్ ఆర్డర్ కాగితాలు జైలు అధికారులకు అందిన అనంతరం వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయ్యేందుకు కొంత సమయం పడుతుంది. ఈరోజు రాత్రి ఏడున్నర గంటల సమయంలో సల్మాన్ ని విడుదల చేయవచ్చని సీనియర్ న్యాయవాది భరత్ భూషణ్ శర్మ తెలిపారు. కాగా, ఈ కేసులో సల్మాన్ ఖాన్ కు ఐదేళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. జోథ్ పూర్ సెంట్రల్ జైలులో సల్మాన్ నలభై ఎనిమిది గంటలు గడిపాడు.

# ఇంటర్ గ్రేడింగ్‌లో మార్పు లేదు

**మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడి**

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ఇంటర్ మొదటి ఏడాది గ్రేడింగ్ మార్పుపై ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో పాత గ్రేడింగ్ విధానాన్నే అమలు చేయాలని ఇంటర్ విద్యా మండలి నిర్ణయించింది. గ్రేడింగ్‌లో ఎలాంటి మార్పు చేయడం లేదని మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రకటించారు. గతంలో నిర్ణయించిన ప్రకారమే గ్రేడింగ్ ఉంటుందని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వెల్లడించారు.

| మార్కులు | గ్రేడ్ |
|---|---|
| 91-100 | ఎ1 |
| 81-90 | ఎ2 |
| 71-80 | బీ1 |
| 61-70 | బీ2 |
| 51-60 | సీ1 |
| 41-50 | సీ2 |
| 35-40 | డీ1 |

**రేపే జేఈఈ మెయిన్స్ పరీక్ష**

ఇంజినీరింగ్ ప్రవేశాలకు



నిర్వహించే జేఈఈ మెయిన్స్ ఆఫ్‌లైన్ పరీక్ష ఈ నెల 8న జరగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఆఫ్‌లైన్‌లో ఈపరీక్షను 68,701 మంది రాయనున్నారు. ఆన్‌లైన్ పరీక్ష ఈనెల 15,16 తేదీలో నిర్వహించనున్నారు. దీనికి సుమారు 15వేల మంది హాజరుకానున్నారు. 30న ఫలితాలు వెల్లడించనున్నారు.

**ఆఫ్‌లైన్ పరీక్షా కేంద్రాలు :** గుంటూరు, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం

**ఆన్‌లైన్ కేంద్రాలు :** గుంటూరు, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, చిత్తూరు, అనంతపురం, ఏలూరు, కర్నూలు, కాకినాడ, నెల్లూరు, రాజమహేంద్రవరం, విజయనగరం, బాపట్ల, భీమవరం, కడప, ఒంగోలు, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం.



రాజధాని పరిధిలోని వెంకటపాలెం గ్రామం నుంచి అసెంబ్లీకి సైకిల్‌పై ర్యాలీగా వెళుతున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి అచ్చెన్నాయుడు తదితరులు




ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్షకు దిగిన వైకాపా ఎంపీలు మిథున్‌రెడ్డి, సుబ్బారెడ్డి, మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వరప్రసాద్, అవినాశ్‌రెడ్డిలు. చిత్రంలో ఎమ్మెల్యే రోజా



ఎండవేడిమికి సీపీఎం మధు చొక్కా విప్పేడయంతో.. ఆ చొక్కాను చేత్తో పట్టుకుని పాదయాత్ర చేస్తున్న పవన్‌కల్యాణ్. చిత్రంలో సీపీఐ రామకృష్ణ

# త్వరలో మంత్రివర్గ విస్తరణ

- శిద్దా, కొల్లు, జవహర్, అఖిల ఔట్?
- షరీఫ్, శ్రీరాంతాతయ్య, పోతుల సునీత గొల్లపల్లిలకు అవకాశం
- కేఈ, మరికొందరి శాఖల మార్పు?

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ఏప్రిల్ మొదటి వారంలో అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని అధికార పార్టీలో ప్రచారం ప్రారంభమైంది. జిల్లాల వారీగా కూడికలు, తీసివేతలు, సామాజిక సమీకరణలు లెక్కించుకుంటూ తెలుగుదేశం పార్టీలోని మంత్రి పదవులు ఆశిస్తున్న ఆశావహులు ఈసారన్నా తమకు మంత్రి పదవులు దక్కుతాయన్న ఆశతో ఎదురుచూస్తున్నారు. కేంద్ర బడ్జెట్‌తో రేగిన చిచ్చు టీడీపీ, బీజేపీ బంధాన్ని తెంచింది. దీంతో రాష్ట్రంలో బీజేపీకి చెందిన మంత్రులు కామినేని శ్రీనివాస్, పైడికొండల మాణిక్యాలరావు తమ పదవులకు రాజీనామా చేయటంతో రెండు మంత్రిపదవులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీలను భర్తీ చేయటంతో పాటు ప్రస్తుతం మంత్రులుగా ఉన్న కొందరిని తొలగించి మరికొందరికి శాఖలు మార్చి సమర్థులైన కొత్తవారికి స్థానం కల్పించి ఎన్నికల టీమ్‌ను ఏర్పాటు చేసుకొనే ఆలోచనలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం


షరీఫ్


పోతుల సునీత


గొల్లపల్లి సూర్యారావు


శ్రీరాంతాతయ్య

రాష్ట్ర మంత్రివర్గంలో మైనార్టీ, గిరిజనవర్గాలకు ప్రాతినిధ్యం లేదు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఈ విస్తరణలో ఆ రెండువర్గాల వారికి చోటు కల్పించే అవకాశాలు కన్పిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీలో మైనార్టీ వర్గానికి చెందిన ఎన్‌ఎండీ, కొంత మంది ఎమ్మెల్యేలు కూడా వైసీపీ నుంచి వచ్చినవారే. ఇప్పటికే పార్టీ ఫిరాయింపుదారులు నలుగురికి మంత్రి పదవులు కట్టబెట్టారని తీవ్ర వివాదం నడుస్తోంది. పైగా కేంద్రంలో ఉన్న బీజేపీతో వైరం పెరగటంతో ఏ నిమిషంలో ఎలాంటి నిర్ణయాలు వస్తాయనేది ఎవరూ ఊహించలేకపోతున్నారు. దీనికి తోడు ఈ వ్యవహారంపై న్యాయస్థానాల్లో కూడా వివాదం నడుస్తోంది. ఈ పరిస్థితుల్లో ఫిరాయింపుదారులకు కొత్తగా మంత్రి పదవులు ఇచ్చే సాహసం చంద్రబాబు చేయరని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. అదే జరిగితే ఏళ్ల తరబడి నుంచి పార్టీనే అంటిపెట్టుకొని ఎమ్మెల్సీగా కొనసాగుతున్న ఎస్ఎం.షరీఫ్‌కు మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశాలు కన్పిస్తున్నాయి. షరీఫ్ పశ్చిమగోదావరి జిల్లాకు చెందినవారు. ఆ జిల్లా నుంచి ఇప్పటికే కెఎస్. జవహర్, పితాని సత్యనారాయణకు మంత్రిపదవులు ఇచ్చారు. వారిద్దరూ మంత్రులై సంవత్సరం గడిచింది. నియోజకవర్గంలో ఓ వర్గం నుంచి జవహర్ తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. కర్నూలు జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి వయోభారంతో ఇబ్బందులు పడుతుండగా జూనియర్ మంత్రిగా ఉన్న భూమా అఖిలప్రియ సొంత నియోజకవర్గంలో వ్యతిరేకతను కూడగట్టుకొని జిల్లా రాజకీయాలపై దృష్టి సారించలేకపోతున్నారు. ప్రకాశం జిల్లా నుంచి మంత్రిగా ఉన్న శిద్ధా రాఘవరావు సీఎంకు విధేయుడైనా జిల్లా రాజకీయాల్లో తన ముద్రను వేయలేకపోయారని, ఇదే పరిస్థితి కృష్ణా జిల్లాకు చెందిన కొల్లు రవీంద్ర ఎదుర్కొంటున్నారని పార్టీ వర్గాలు చెప్పుకొస్తున్నాయి. పై మంత్రులకు తోడు మరికొందరు పాలనపై పట్టు సాధించక, పార్టీ కోసం ఉపయోగపడక ఉత్సవ విగ్రహాల్లా వ్యవహరిస్తున్నారని, ఈ మంత్రులతో ఎన్నికలకు వెళితే కొంప కొల్లేరు అవుతుందన్న భావనలో సీఎం

- మిగతా 2 లో



## రాజధాని వార్తలు కలం

## బహుజనులూ.. బహుపరాక్

దళితులు,వెనుక బడిన తరగతులు, మైనార్టీలు తప్పనిసరిగా సమైఖ్యంగా కలసి ఉండాల్సిన పరిస్థితులు దేశంలో నెలకొన్నాయి. ఆధిపత్య వర్గాలుగా ఉంటున్న కొన్ని వర్గాలు బహుజనులపై దాడులకు తెగబడుతున్నారు. వ్యవసాయం చేయలేరు... కార్మికులుగా చెమటను చిందించలేరు.. కూలీలుగా ఉండరు.. సరిహద్దుల్లో దేశాన్ని రక్షించలేరు. కాని ఎవరినీ పనిచేసుకోనీడు.. అన్నింటికీ వంకలు , భారత్ మాతాకీ జై అంటేనే దేశంలో ఉండాలంటారు. ఆవును పూజించాలంటారు.. ఆవుమాంసాన్ని పెద్ద ఎత్తున ఎగుమతులు చేస్తారు.. కష్టం మిగతావర్గాలది, సుఖం మాత్రం వారిది. పనిలేని మెదడు దెయ్యాల గుహ అవుతుందంటారు. దాని ఫలితమే ఈ గందరగోళ, ఆందోళనకర పరిస్థితులు. అసలే కోతి ఆపై కల్లుతాగింది, నిప్పులపై నడిచింది అన్నట్లు, సమాజంలో మతం పేరుతో కులాల పేరుతో ఎన్నటి నుంచో విభజనకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చే కొద్దిమంది, అదే ఫార్ములాని ఉపయోగించి అధికారం చేపట్టి, దేశసమగ్రత, సమైఖ్యతకు కాకుండా వెర్రిమొర్రి ఆలోచనా విధానంతో దేశ ఆర్థికరంగాన్ని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు. ఈ సమయంలో బహుజనులంతా ఒక్కతాటిపైకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకవైపు ముస్లింలను ఊచకోతకోస్తూ, మరొపక్క దళితులపై దాడులు ముమ్మరం చేసి, సమాజంలో అసహనాన్ని రేకిత్తిస్తున్న నయా హిందూవాదులకు వారికి అండదండలందిస్తున్న కేంద్రప్రభుత్వంపై మేథావులంతా నిరసనలు తెలిపినా ప్రయోజనం ఉండటంలేదు. మేథావులంతా కీర్తికిరీటాలుగా భావించే తమ అవార్డులను తిరిగి ఇచ్చేసినా దున్నపోతుపై వానపడిన చందంగానే ఉంది. ఈ ప్రభుత్వంలో కుప్పిగంతులు వేస్తున్న వారిని దేశ సమైఖ్యతను అడ్డుకుంటూ దేశభక్తిపేరుతో కుహనా ఆదేశాలు జారీ చేసేవారిపై మూకుమ్మడిగా తిరుగుబాటు బావుటా ఎగరేయాల్సిన సమయం వచ్చింది. విద్య, వైద్యాన్ని వ్యాపారం చేయడమేకాకుండా, ఒక వర్గం ప్రజలకు వాటిని దూరం చేసే ప్రణాళికలను అమలు చేస్తూ అత్యున్నత విద్యాసంస్థల్లో అల్లరిమూకలకు అండదండలందిస్తోంది. అంతే కాదు ప్రభుత్వరంగంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ, దక్షిణాదిపై వివక్ష చూపుతోంది. రాజ్యాంగానికి వ్యతిరేకంగా దళితుల్లోకూడా విభజన తెచ్చి ప్రజలను కులాలు, మతాలు ప్రాంతాలుగా విడగొడుతూ విషసంస్కృతి వృక్షాన్ని పెంచిపోషిస్తున్న వారిపట్ల జాగరూకతో వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇది మన దేశం, ఈ దేశం స్వాతంత్ర్యంకోసం మనం పోరాటం చేశాం. దీన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతిఒక్కరికీ ఉంది...వేర్పాటు వాదుల ఉచ్చునుంచి తప్పించుకునేందుకు బహుపరాక్...






## ఎండలు భగభగ...

(మొదటిపేజీ తరువాయి)




ఎక్కువగా పెరగటం, ప్లాస్టిక్ వినియోగంతో వాటి నుంచి వెలుబడే వ్యర్థాలు కారణంగా వేసవిలో ఉష్ణోగ్రతలపై ప్రభావం చూపిస్తున్నాయి. పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం భగభగలకు కారణమవుతోంది. పిల్లలు, పెద్దలకు ఎండ వేడిమి ముప్పు ఎక్కువగా ఉంటుంది. వారిలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. వడదెబ్బకు గురైతే కోలుకోవడం కష్టమవుతుంది. వేసవిలో ఉపాధి హామీ పనులు మమ్మరంగా సాగుతాయి. సాధారణ వ్యవసాయ పనుల సీజన్ ముగిసిన తర్వాతేల్లో ఉపాధి పనుల్లో ఎక్కువ మంది వ్యవసాయ కార్మికులు, రోజువారీ కూలీలు పాల్గొంటారు. చల్లని నీడలో పనులు చేసుకునేలా ఏర్పాట్లు చేయడం.. వారికి మజ్జిక అందిస్తే మంచిది. ఎండాకాలం గట్టెక్కే వరకు చల్లదనాన్ని అందించే మట్టి పాత్రలను వాడటం మేలు. వేసవిలో వడకాల్పులు.. వడదెబ్బ బారిన ప్రజలు పడకుండా ఉండేలా చేసేందుకు మండలానికి రెండు లక్షల చొప్పున నిధుల్ని ప్రభుత్వం కేటాయిస్తుంది, వాటితో చలువ పందిళ్లు, చలి వేంద్రాలు, మజ్జిగ పంపిణీ చర్యలు చేపట్టాలి. వైద్యఆరోగ్య శాఖ ఓఆర్ఎస్ ప్యాకెట్లను పీహెచ్‌సీలకు ప్రత్యేకంగా పంపించడంతో పాటు అవగాహనా కార్యక్రమాలు.. వైద్య శిబిరాల నిర్వహణ చర్యలు తీసుకోవాలి.. స్త్రీ, మహిళా శిశుసంక్షేమశాఖ, విద్యాశాఖలకు వేసవిలో ప్రత్యేక కార్యచరణ ఉండాలి. చిన్నారులు.. పాఠశాలస్థాయి విద్యార్థులు వడదెబ్బ బారినపడకుండా ఉండేలా చొరవ చూపాలి. ఎండలు మండి పిల్లలు ఇబ్బంది పడకముందే వారిని రక్షించే చర్యలు చేపట్టాలి. విద్యాలయాల వేళలను మార్చడం.. విద్యార్థులపై ఉపాధ్యాయుల శ్రద్ధను పెంచడం చేయాలి. వేసవి సహాయక కేంద్రాలను మండలం, డివిజన్, జిల్లాస్థాయిల్లో ఏర్పాటు చేయాలి. వాటి ద్వారా భాధితులు ప్రయోజనం పోందేలా సేవలుండాలి.

## త్వరలో మంత్రివర్గ విస్తరణ

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నట్లు తెలుస్తోంది. అందువల్ల కొత్తగా చేపట్టనున్న విస్తరణలో పాలనపై పట్టు, రాజకీయలపై అవగాహన, సమర్థులుగా గుర్తింపు ఉన్నవారిని మంత్రులుగా ఎంచుకోనేందుకు చంద్రబాబు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఉన్న 23 మంత్రుల్లో సగం మంది సీఎం వద్ద మార్కులు వేయించుకోలేకపోయారని, దీనికి తోడు వారు రాష్ట్రమంత్రులైనా నియోజకవర్గాలకే పరిమితమటంతో అలాంటి వారిని ఈ విస్తరణలో తొలగిస్తారని పార్టీలో ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం టీడీపీలో జరుగుతున్న ప్రచారాన్ని బట్టి శిద్దా రాఘవరావు, కొల్లు రవీంద్ర, జవహర్‌లకు మంత్రి పదవులు ఉండటం కష్టమని, కేఈ కృష్ణమూర్తి నుంచి రెవెన్యూశాఖను తప్పించి దేవాదాయశాఖకు పరిమితం చేస్తారని చెప్పుకుంటున్నారు. అఖిలప్రియ విషయంపై సీఎం ఒక నిర్ణయానికి రాలేకపోతున్నారని భావిస్తున్నారు. నెల్లూరు జిల్లా నుంచి మరొకరికి మంత్రి పదవి కట్టబెట్టి ఆ జిల్లాలో టీడీపీని పట్టిష్టం చేయాలని సీఎం యోచిస్తున్నట్లు సమాచారం. ఫిరాయింపుదారులకు మంత్రి పదవులు కట్టబెడతారని తెలిసింది. కొత్తగా మంత్రులయ్యే వారిలో షరీఫ్, శ్రీరాంతాతయ్య, గొట్టిపాటి రవికమార్, పోతుల సునీత, ఎస్వీ మోహన్‌రెడ్డి గొల్లపల్లి సూర్యారావు, కాగిత వెంకట్రావు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఈ నెల రెండవ వారంలో మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని టీడీపీ సీనియర్లు చెపుతున్నారు.

# ప్రప్రథమ సామాజికతత్వవేత్త జోతిరావు పూలే



**(మహాత్మ పూలే 190వ జయంతి సందర్భంగా)**

భారత ప్రప్రథమ సామాజిక తత్వవేత్త, సంఘసేవకుడు, ఉద్యమకారుడు, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసినమహనీయుడు మహాత్మ జోతిరావ్ గోవిందరావు పూలే. పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహాత్ముడు. మహారాష్ట్రలోని పూణే జిల్లాలో ఖానవలి ప్రాంతంలో 1827 ఏప్రిల్ 11న జోతిరావ్ పూలే జన్మించాడు. ఆయన తండ్రి గోవిందరావు మొదట్లో కూరగాయలు అమ్మేవాడు. కాలక్రమేణా పీష్వా పరిపాలనాకాలంలో పూల వ్యాపారం చేయడంవల్ల వారి ఇంటి పేరు పూలే గా మార్పు చెందింది. జోతిరావ్‌కి సంవత్సరం వయస్సు రాకుండానే తల్లి తనువు చాలించింది. 7 సంవత్సరాల వయస్సులో పూలే ఒక మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్యనభ్యసించాడు. తరువాత చదువు మానివేసి తండ్రికి వ్యవసాయంలో సాయంగా ఉండేవాడు.

అతి తక్కువ కాలం పాఠశాలకు వెళ్ళినప్పటికీ పూలేకి పుస్తక పఠనం పట్ల ఆసక్తి ఎక్కువ. జోతిరావ్‌కు చదువుపట్ల ఆసక్తిని గమనించిన ఒక ముస్లిం టీచర్, ఇంటి ప్రక్కనేఉండే ఒక క్రైస్తవుడు, జోతిరావ్ తండ్రిని ఒప్పించి ఆయనను 1841లో స్కాటిష్ మిషన్ పూణేలో నడుపుతున్న పాఠశాలలో చేర్పించాడు. శివాజి, జార్జ్ వాషింగ్టన్‌ల జీవితచరిత్రలు ప్రభావితం చేయడంవల్ల దేశభక్తి, నాయకత్వ గుణాలు అలవాటయ్యాయి. థామస్ పెయిన్ 1791లో రచించిన 'మానవ హక్కులు' పుస్తకం అతని ఆలోచనలను అమితంగా ప్రభావితం చేసింది.

13 ఏళ్ళ ప్రాయంలో జోతిరావ్‌కి 9 సంవత్సరాల సావిత్రితో వివాహం జరిగింది. విద్యాభ్యాసం పూర్తయినతర్వాత ఆయన తన కుటుంబవ్యాపారమైన పూలవ్యాపారం ప్రారంభించాడు. 1848లో జరిగిన తన బ్రాహ్మణ స్నేహితుడి వివాహంలో బీసీ కులానికి చెందిన 'మాలి' కులం వాడవడం వల్ల పూలే కులవివక్షకు గురయ్యాడు. ఆ క్షణం నుంచి కుల వివక్షపై పోరాడాలని నిశ్చయించుకున్నాడు. కుల విధానంలో ఆయన బ్రాహ్మణులను విమర్శించడమే కాకుండా సమాజంలో వారి ఆధిపత్యాన్ని వ్యతిరేకించాడు. జ్ఞాన సంపదకు అందరికీ అవకాశం ఇవ్వ పోవడానికి ఆయన అభ్యంతరం తెలిపాడు. జనాభాలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించి స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మాడు. ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ముందుగా తన భార్య సావిత్రిని పాఠశాలకు పంపాడు. 1948 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించాడు. ఈ పాఠశాలలో అన్ని కులాలతోపాటు అస్పృస్యులకు కూడా బోధించవలసి రావడంతోఉపాధ్యాయులెవరూ ముందుకు రాలేదు. చివరకు జోతిరావ్‌పూలే తనభార్య సావిత్రి సహాయంతో పిల్లలకు పాఠాలు బోధించేలా చేశాడు. క్రమంగా ఆదరణ పెరగడంతో 1851–52లో మరో రెండు పాఠశాలలు స్థాపించాడు. ఆనాడు సమాజంలో బాల్య వివాహాలు సర్వసాధారణంగా జరిగేవి. ముసలివారికిచ్చి పెళ్ళి చేయడంవల్ల చిన్నతనంలోనే మహిళలు వితంతువులయ్యేవారు. వీరు మళ్ళీ వివాహం చేసుకోవడానికి సమాజం అంగీకరించేదికాదు. అందువల్ల వితంతు పునర్వివాహాల గురించి పూలే ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చాడు. కుటుంబసభ్యులే వితంతువుల పట్ల లైంగిక దాడులు జరపడంతో ఆవేదన చెందిన ఆయన వితంతువులకు వివాహాలు జరిపించాడు. 1864లో గర్భస్రావ వ్యతిరేక కేంద్రాన్ని స్థాపించి, వితంతువులైన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచాడు. దేశంలోనే ఇటువంటి కేంద్రం స్థాపించడం ఇదే మొదటిసారి. 1872లో ఈ కేంద్రంలో జన్మించిన ఒక బ్రాహ్మణ వితంతువు కుమారుణ్ణి పూలే దత్తత తీసుకున్నాడు. 1873 సెప్టెంబరు 24న సత్య శోధక సమాజాన్ని పూలే స్థాపించాడు. దేశంలోనే ఇది మొట్టమొదటి సంస్కరణోద్యమం. శూద్రులను బ్రాహ్మణ చెర నుంచి కాపాడటమే ఈ ఉద్యమ ముఖ్య ఉద్దేశం. ఈ సంస్థ సభ్యులు పురోహితుల అవసరం లేకుండానే దేవుణ్ణి పూజించేవారు. వేదాలను విగ్రహారాధనను ఖండించాడు. స్త్రీ, పురుషుల మధ్య లింగవివక్షను పూలే విమర్శించాడు. సమానత్వం, స్వేచ్ఛ, ఐకమత్యంతో కూడిన సమసమాజాన్ని కాంక్షించాడు. ఈతరహాలో ఒక భారతీయ హిందువు ఒకసంస్థను ప్రారంభించడం అదే మొదటిసారి. 1871 సత్యశోధక సమాజం తరపున 'దీనబంధు' వార పత్రిక ప్రారంభించాడు. 1880లో భారత ట్రేడ్ యూనియన్ ఉద్యమ పితామహుడు లోఖాండేతో కలసి రైతులను, కార్మికులను సంఘటితం చేసేందుకు ప్రయత్నించాడు. 1873లో 'గులాంగిరి' (బానిసత్వం) పుస్తకం ప్రచురించాడు. దీనిలో బ్రాహ్మణీయ అమానుష సూత్రాలను, శూద్రులు– అతి శూద్రులపై బ్రాహ్మణీయుల క్రూర వైఖరిని పూలే విశ్లేషించాడు. భారతదేశంలోని శూద్రాతి శూద్రులు (దళిత బహుజన, ఆదివాసీ గిరిజన, ముస్లిం మైనార్టీలు) బ్రాహ్మణీయ కుల వ్యవస్థలో బానిసలుగా ఉన్నారనీ, వీరు, అమెరికాలోని నల్లజాతి బానిసల్లాగా ఉన్నారని చెప్పిన మొట్టమొదటి వ్యక్తి ఆయనే. అందుకే బ్రాహ్మణీయ కుల వ్యవస్థలోని బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడడమొక్కటే మన ముందున్న ప్రథమ కర్తవ్యంగా పూలే ప్రకటించారు.

1891లో ఆయన రచించిన 'సార్వజనిక్ సత్యధర్మ పుస్తకం' ఆయన మరణాంతరం ప్రచురితమైంది. ఇందులో చాతుర్వర్ణ వ్యవస్థను దుయ్యబట్టాడు. దేశమనే దేహానికి శూద్రులు ప్రాణం, రక్తనాళాలలాంటి వాళ్ళు అని చెప్పాడు. మహాత్మ పూలేను తన గురువు అని డా బి.ఆర్. అంబేద్కర్ ప్రకటించారు. సమాజంలో వెనుకబడినవర్గాల ప్రజలు, మహిళల అభ్యున్నతికోసం చేసినకృషికి ఆయనకు 'మహాత్మ' బిరుదు ఇచ్చారు. ఆయన రాసిన 33 ఆర్టికల్స్ గల సార్వజనిక్ సత్యధర్మ పుస్తకంలో కుటుంబ సృష్టి నియమాల గురించి వివరిస్తూ ప్రపంచం మొత్తాన్ని ఒక కుటుంబంగా వ్యక్తీకరించాడు. ఆధునిక భారతీయ నవయుగ వైతాళికుడు మహాత్మ పూలే 1890 నవంబరు 28న కన్నుమూశాడు. ఆయన చూపిన మార్గంలోనే అంబేద్కర్ నడిచారు.



'ఎవరి రాజధాని అమరావతి' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పవన్‌కల్యాణ్. చిత్రంలో మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు, పుస్తక రచయిత ఐవై ఆర్ కృష్ణారావు, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్

## ముందస్తు చర్యలు చేపట్టండి

**ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ**

**రాజధాని ప్రతినిధి, గుంటూరు :** ఈనెల 10,11,12 తేదీల్లో మంగళగిరి సమీపంలోని డీజీపీ కార్యాలయం పక్కన ఉన్న సీకే కన్వెన్షన్ హాలులో జరిగే కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి సమస్య లు తలెత్తకుండా ఉండేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కోన శశిధర్, అర్బన్ ఎస్పీ సీహెచ్ విజయరావు అధికారులకు సూచించారు. ఏర్పాట్లు, భద్రతా చర్యలపై కలెక్టర్, ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఏర్పాట్లు వివరాలను, రూట్ మ్యాపులు, స్టేజీ ఏర్పాటు తదితర విషయాలపై చర్చించారు.

## అమరావతిలో సినిమాకు ఏదీ సహకారం?

**మా ఏపీ వ్యవస్థాపకుగు దిలీప్‌రాజా**

**రాజధాని ప్రతినిధి, తెనాలి :** అమరావతి ప్రాంతంలోసినిమా పరిశ్రమ వేళ్లూనుకునేందుకు రాష్ట్రప్రభుత్వంతో సహా అన్ని రాజకీయ పార్టీలు తోడ్పడాలని మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (మా ఏపీ) వ్యవస్థాపకుడు, కేంద్ర సెన్సారు బోర్డు సభ్యుడు దిలీప్‌రాజా విజ్ఞప్తిచేశారు. ఆయన శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజధానిలో వేలాది ఎకరాలు ఉండగా సినిమా స్టుడియోల నిర్మాణానికి ఎకరం కూడా కేటాయించకపోవడం విచారకరమని అన్నారు.

## అవినీతి ఆరోపణలపై మెజిస్ట్రేట్ అరెస్టు

**జగిత్యాల :** అవినీతి ఆరోపణలపై జగిత్యాల మొదటి శ్రేణి జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఎస్. మధును అవినీతి నిరోధకశాఖ(అనిశా) అధికారులు అరెస్టు చేశారు. హైకోర్టు ఆదేశంపై కేసు నమోదు చేసిన అనిశా అధికారులుజగిత్యాల శ్రీరామా చౌరస్తాలోని మెజిస్ట్రేట్ ఇంటికి వచ్చారు. ఇంట్లో సోదాలు జరపగా లెక్కలు చూపని రూ. 4.20 లక్షల నగదు, ఓ కేసులో డిపాజిల్ చేసిన ఆరు చరవాణులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. రెండు బ్యాంకు ఖాతాలు పరిశీలించగా అందులో రూ. 2 లక్షలు ఉన్నట్లు గుర్తించారు. వాటికి లెక్కలు ఉండటంతో కేసులో చూపలేదు. రాత్రి 8 గంటల ప్రాంతంలో హైకోర్టు అనుమతి, ఉన్నతాధికారుల ఆదేశంతో మెజిస్ట్రేట్‌ను అరెస్టు కరీనగర్ ఏసీబీ న్యాయస్థానంలో హాజరు పరిచేందుకు తీసుకెళ్లారు. అనిశా అదనపు ఎస్పీ మాదాడి రమణకుమార్, డీఎస్పీ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో 8 మంది సీఐలు సోదాల్లో పాల్గొన్నారు. కేసు కొట్టి వేసేందుకు న్యాయవాది చీటి రామక్రిష్ణారావు కేసులో రూ. 10 వేలు న్యాయవాది కొండపల్కల వెంకటేశ్వర్‌రావు కేసులో రూ. 50 వేలు మెజిస్ట్రేట్ మధుకు ఇచ్చినట్లు తేలిందని అనిశా డీఎసీంప కిరణ్ కుమార్ చెప్పారు.

# చరిత్ర సృష్టించిన ఏప్రిల్ 6



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** చాలా రోజుల తర్వాత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సభకు హాజరైన రోజు. తనను సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న ఎ.ఐఎ.డి ఎం.కె సభ్యుల ఆందోళనను స్వయంగా పరికించిన రోజులు 2018 ఏప్రిల్ 6న సభలో సభ్యులు ప్రవేశపెట్టిన అంశాల ఒక్కటి కూడా చర్చకు చేపట్టకుండా స్పీకర్ సభను నిరవధికంగా వాయిదా వేసిన రోజు. ఒక కూడా మోడీకి మిత్రపక్షంగా మెలిగిన తెలుగుదేశపార్టీ ఎంపీ లు మోడీకి నిరసనలు వ్యక్తం చేసిన రోజు. వై.సి.పి సభ్యులు తమ పార్లమెంటు సభ్యత్వాలకు రాజీనామాలు సమర్పించిన రోజు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక హోదాను కలుపుతూ అమరణ నిరాహార దీక్షను పూనుకొన్న రోజు. వీటన్నింటి కన్న విచిత్రమైనది అధికార బీజేపీ పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద నిలబడి ప్రతి పక్షాల నుంచి బుద్ధి ప్రసాదించి, ఆందోళనలు విరమించజేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడమని కేంద్ర మంత్రులు అధికార పార్టీ అనుచరగణం ప్రార్థించిన రోజు.

ప్రతి పక్షాలు తమ న్యాయమైన కొరికల సాధనకోసం నిరసన కార్యక్రమాలు చేపట్టం ఆందోళనలు చేయటం సహజంగా జరిగేవే. ఆ రోజు ఆంధ్రులు విరుద్దంగా పార్లమెంటు హాలు వద్ద అధికార పార్టీ (ఎన్.డి.ఎ) వారు నిరసన వ్యక్తం చేయటం సరికొత్త చరిత్రకు నాంది పలికింది. ప్రతి పక్షాల న్యాయమైన అభ్యర్థనలను పరిష్కరించే సత్తా లేకనో, సామర్థ్యం కొరవడో సభను అర్థాంతరంగా ముగించి, ఎన్.డి.ఎ ప్రభుత్వం సరికొత్త విధానాన్ని ప్రపంచానికి అందించింది. అధికార పార్టీ, సభలో పూర్తి స్థాయి మెజారిటీ వుందని చెప్పు కొంటున్న పార్టీ ప్రతి పక్షాలు అభ్యర్థనను పూర్తిగా తిరస్కరించిన రోజు పార్లమెంటు చరిత్ర ఇదే కావచ్చు. 13 రోజులు పార్లమెంటు వాయిదా పడటానికి ప్రధాన కారణం. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని హక్కుల సాధన కోసం ఆంధ్రప్రదేశ్ ఎం.పిలు చేపట్టిన న్యాయమైన పోరాటం మొదటిది. రిజర్వేషన్‌ల పెంచాలంటూ తెలంగాణ ఎం.పిలు చేపట్టిన నిరసన కార్యక్రమం రెండవది. కావేరిజలాల పంపకానికై బోర్డు ఏర్పాటు చేయమని ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. ఎం.పిలు చేపట్టిన నిరసన కార్యక్రమం మూడవది. సామాజిక పార్టీలు యన్.డి.ఎ కూటమిలు భాగస్వాములే ఎం.డి.ఎ ప్రభుత్వం మంత్రులుగా కొనసాగిన చరిత్ర కూడా ఈ మూడు రాష్ట్రాలను చెందిన ప్రాంతీయ పార్టీల ఎం.పిలను నుంచి కాలగమనంలో వారు ఎన్.డి.ఎ.కె. ప్రత్యేకించి డి.జె.పి దొరకూతూ తమ తమ రాష్ట్రాల హక్కుల సాధన కోసం ప్రయత్నిస్తున్నారు. కేంద్రం ఏ పార్టీ అధికారంలో వున్నా ఏ ప్రభుత్వం పాలన సాగించినా రాజకీయ విభేదాలను ప్రక్కన పెట్టి రాష్ట్రాల న్యాయమైన కొర్కెలను తిర్చాల్సిన గురుతర బాధ్యత కేంద్రనిది. ఇప్పుడు పార్లమెంటులో ఆందోళన కొనసాగించిన మూడు పార్టీలు మూడునెలల క్రితం వరుస బి.జె.పికి మిత్ర పక్షాలే అలాంటి మిత్ర పక్షాలు అభ్యర్థనను కూడా పరిశిలించని, పరిగణలోకి తీసుకొని రోజుగా కూడా ఏప్రిల్ 6 చరిత్ర నెలకొల్పింది. పన్నెండు రోజులు వరుసగా వాయిదాలు పడినట్లు పార్లమెంటు చరిత్ర సృష్టించిన రోజు కూడా ఆరోజే అంటే కూడా బడ్జెట్ సమావేశాలు కేవలం 9 గంటల చర్చతో ముగించిన రోజు. రెండున్నరనెలలు బడ్జెట్ చర్చలు కొనసాగిన చరిత్ర భారత్ పార్లమెంటుకు ఉంది. అలాంటిది కేవలం 9 గంటలతో చర్చలు ముగించిన పార్లమెంటు స్పీకరు సుమిత్ర మహాజన్ సరి కొత్త చరిత్ర సృష్టించారు. పార్లమెంటు సిబ్బంది నీతిగా, నిజాయితీగా వ్యవహరిస్తారని ప్రతిది వారు కూడా అధిష్ఠానం మెప్పు పొందటం కోసం అబద్దాలాడి చరిత్ర సృష్టించారు. మధ్యాహ్నం 12 గంటల తర్వాత పార్లమెంటు సమావేశాలను వాయిదా వేశారు. తెలుగుదేశం సభ్యులు పార్లమెంటు తోనే తిష్టవేశారు. గంట తర్వాత పార్లమెంటు సిబ్బంది స్పీకర్ మిమ్మల్ని రమ్మంటున్నా రంటూ ఎం.పిలను నమ్మకంగా చెప్పారు. 12 రోజులుగా పార్లమెంటుతో తమ వాదనలు వినిపించేని ఎం.పిలు స్పీకరుతోనైనా తమ గోడు వినిపించు కుందామని స్పీకర్ చాంబరు వైపు నడిచారు. ఎంపీలు బయటకురాగానే సిబ్బంది పార్లమెంటు హాలు తలుపులు మూశేశారు. ఎం.పిలు స్పీకరు చాంబరు వద్ద కు చేరక ముందే ఆమెవెళ్ళి పోవటంతో హతాసులయ్యారు. యం.పి లకే అబద్దాలు వినిపించి పార్లమెంటు సిబ్బంది మరో చరిత్ర సృష్టంచారు.

"అతని కంటె ఘనుడు ఆ చంట మల్లన్న' అని తెలుగు ఒక సామెవుంది. పార్లమెంటు సిబ్బంది సభ్యులకు అబద్దాలు చెప్పి, వారిని బయటకుపంపి తలుపులు వేసుకున్నారు సిబ్బంది. అంతకన్నాముందే, అతిగా వ్యవహరించి, రాజ్యసభసభ్యులను అవస్థలకు గురి చేశారు. గురువారం మధ్యహ్నం 12.30 సమయంలో రాజ్యసభ వాయిదా పడింది. తెలుగుదేశంకు చెందిన రాజ్యసభ సభ్యులు సభలోనే తిష్టవేశారు. నిరసన ప్రకటించారు. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి విజయ్ గోయల్ స్వయంగా వచ్చి నిరసన విరమించమన్నారు. మరునాడు సభ ప్రారంభమయ్యే వరకు అక్కడే ఉంటామని రాజ్యసభ సభ్యులు సృష్టం చేశారు. రాజ్యసభ సెక్రటరీ జనరల్ దేశ దీపక్ వర్మ అటు తర్వాత రాజ్యసభ ఉపాధ్యక్షులు పి.జె కురియన్ కూడా వచ్చి రాజ్యసభ సభ్యులకు నచ్చుజెప్పే ప్రయత్నించేశారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం రాజ్య సభలో అధ్యక్ష.... కురియన్ కావటం కూడా చరిత్రే. విభజన చట్టాన్ని మీ రెందుకు అమలుచేయలేక పోతున్నారని సభ్యులు ప్రశ్నించాటంతో కురియన్ నుంచి సమాధానం రాకపోవటం కూడా ఒక చరిత్రగానే చెప్పవచ్చు. నిరసనలోని సభ్యుల ఆరోగ్యం పాడవుతుందని వార్తలు వెలువడటంతో డాక్టర్లు వచ్చారు. వారికి ఏదైన ఆహారం ఇవ్వమని ఆదేశించారు. రాజ్యసభ సిబ్బంది వారికి అహారం అందించలేదు సరికదా, చివరకు మంచి నీళ్ళు కూడా ఇవ్వకుండ కుంటిసాకులు చెప్పిన రాజ్యసభ సిబ్బంది చరిత్ర సృష్టించారు. అనంతరం మార్షల్స్ నిరసనలోవున్న సభ్యులను బలవంతంగా బయటకువెళ్ళి ... తాళాలు వేశారు. శాంతియుతంగా నిరసన కొనసాగిస్తున్న సభ్యులను మార్షల్స్ ద్వారా తొలగించి అధికారులు చరిత్ర సృష్టించారు. 13రోజులు పార్లమెంటును స్థంభింపజేసిన వారిపై మార్షల్స్‌ను ఉపయోగించ కుండా కూడా చరిత్ర సృష్టించారు.

– దాసరి ఆళ్వార స్వామి

# హక్కుల పోరాట యోధ బ్రౌన్ మృతి

**ఏ దేశ చరిత్ర చూసినా ఏముంది గర్వకారణం నరజాతి సమస్తం పరపీడన పరాయణత్వం అని శ్రీశ్రీ ఎప్పుడో చెప్పారు. పరపీడనమే కాదు .. ప్రతి దేశంలోనూ ఆధిపత్యం చెలాయించే కొన్ని వర్గాలు ఉంటాయి. వారిపై తిరుగుబాటు బావుటా ఎగరేసి పోరాటం చేసి మానవులంతా ఒక్కటే అని సమసమాజ లక్ష్యం కోసం పోరాడేవారు ప్రతి చోటా ఉంటారు. వారిలో ఒకరు లిండా బ్రౌన్.**

1943లో ఆమె జన్మించారు. జతి వివక్ష అధికంగా ఉన్న ఆ రోజుల్లో నల్లవారికోసం ప్రత్యేక పాఠశాలలు ఉండేవి. తెల్లవారు చదివే పాఠశాలల్లో నల్లవారికి ప్రవేశం ఉండేది కాదు. దీంతో నల్లవారు ఎక్కడో ఉన్న పాఠశాలలకు వెళ్లలేక చదువుకు దూరమయ్యేవారు. ఇదే పరిస్థితి లిండాకు కూడా ఎదురైంది. అమెరికాలోని టోపికాలో కేవలం 4 పాఠశాలలు నల్ల జాతి విద్యార్థులకు ఉండేవి. మరో 18 పాఠశాలలను తెల్లజాతివారికి ఉండేవి. లిండా పాఠశాలకు వెళ్లాలంటే రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సి వచ్చేది. దీనికోసం తన తోబుట్టువులతో కలసి రైలు పట్టాలు మీదుగా నడిచి వెళ్లేది. అత్యంత చలిలో అంతదూరం నడవడం చాలా కష్టంగా ఉండేది. ప్రతిరోజు కన్నీటి చారికలు ఆమె మొహం పైన ఉండేవి. దీంతో ఆమె తండ్రి ఆమెను తెల్లవారి పాఠశాలలో చేర్చాలనుకున్నారు. అయితే ఆ స్కూల్లో ప్రవేశం పొందేందుకు తెల్లజాతి వారు ఒప్పుకోలేదు. దీంతో ఆమె తండ్రి న్యాయపోరాటం జరిపారు. ఈ పోరాటంలో అనేక నల్ల జాతి కుటుంబాలు కలిశాయి. 1954లో అమెరికా సుప్రీంకోర్టు స్కూళ్లలో జాతీ వివక్ష పాటించరాదని చారిత్రాత్మక తీర్పుచెప్పింది. ఇది మొదలు జీవితాంతం ఆమె విద్యాలయాల్లో జాతి వివక్షతపై పోరాటం చేస్తూనే వచ్చారు. దీంతో ఆమెను పాఠశాలల జాతి వివక్ష పోరాట యోధురాలిగా ప్రసిద్ధికెక్కారు. జాతి వివక్షతను పిల్లల్లో వ్యాప్తి చేయడాన్ని ఆమె తీవ్రంగా నిరసించారు. లిండాబ్రౌన్ (75) కాన్సాస్‌లో కొద్ది రోజుల క్రిందట మృతి చెందారు. జాతివివక్షలేని సమాజ నిర్మాణమే ఆమెకు మనమిచ్చే ఘన నివాళి.




ఆమె

# వైసీపీలోకి యలమంచిలి

- 10న ముహూర్తం..?
- ఫలించని ఎంపీ కేశినేని రాయబారం
- సీఎంకు స్పష్టం చేసిన వైనం
- టీడీపీకి నష్టమేనంటున్న నిపుణులు

**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** విజయవాడ నగరంలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహనరెడ్డి పాదయాత్ర కృష్ణాజిల్లాలోకి ప్రవేశించనున్న నేపథ్యంలో టీడీపీ గూటినుంచి నాయకులను వైసీపీలోకి చేర్చుకునేందుకు ఆ పార్టీనేతలు తెరవెనుక మంత్రాంగం నడుపుతున్నారు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యేగా పనిచేసిన యలమంచిలి రవికుమార్ తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలో చేరేందుకు దాదాపు రంగం సిద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం యలమంచిలి వైసీపీలో చేరకుండా ఉండేందుకు టీడీపీ నాయకులు కొద్ది రోజులుగా విశ్వ ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారు. కేంద్ర మాజీ మంత్రి సుజానా చౌదరి యలమంచిలికి బంధువు కావడంతో ఐదు రోజుల కిందట ఆయనను రంగంలోకి దించి సంప్రదింపులు జరిపించారు. అయితే తన నిర్ణయంలో మార్పులేదని, వైసీపిలోకి చేరడం ఖాయమని ఆయన ఖరాఖండిగా చెప్పినట్లు సమాచారం. ఈ స్థితిలో విజయవాడ ఎంపీ కేశినేని నాని యలమంచిలి రవికుమార్‌ను ముఖ్యమంత్రి వద్దకు తీసుకువెళ్లారు. చంద్రబాబు నాయుడుతో జరిగిన చర్చల్లోనూ తాను టీడీపీని వీడతానని యలమంచిలి స్పష్టం చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. టీడీపీలో తనకు సరైన గుర్తింపు ఇవ్వకపోవడం, తదితర అంశాలు సీఎంతో భేటీ సమయంలో యలమంచిలి ప్రస్తావించి నట్లు తెలుస్తోంది. నగరంలో టీడీపీలో పట్టున్న నేతగా యలమంచిలికి పేరుంది. దీంతో జనసేన, వైసీపీలో చేరాలని ఆయనకు ఆహ్వానం అందింది. అయితే వైసీపీలో చేరేందుకు ఆయన సుముఖంగా ఉండటం గమనార్హం. ఏప్రిల్ 10న వైఎస్ జగన్ పాదయాత్ర కృష్ణాజిల్లాలో ప్రారంభం కానుంది. అదే రోజు యలమంచిలి రవిని వైఎస్ జగన్ సమక్షంలో పార్టీలో చేర్చుకుంటారనే ప్రచారం విస్తృతంగా సాగుతోంది. విజయవాడ నగరంలో యలమంచిలి రవికి మంచి పట్టు ఉంది. ఆయన వైసీపీలో చేరితే ఆయన అనుచరవర్గమంతా ఈ పార్టీవైపే మొగ్గుచూపే అవకాశం ఉంటుందని టీడీపీ వర్గాలే చెప్పుకుంటున్నాయి. నగర పరిధిలోని మూడు నియోజకవర్గాల్లోనూ



యలమంచిలి ప్రభావం ఉంటుందని దీంతో టీడీపీపై ఈ ప్రభావం తప్పక చూపుతుందనేది రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. నాలుగేళ్లుగా టీడీపీలో యలమంచిలికి తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడంతోనే ఆయన మనస్థాపానికి గురై టీడీపీని వీడాలనే ఆలోచనకు వచ్చినట్లు ఆయన వర్గీయులు చెబుతున్నారు.

**పెనుమార్పులు ఖాయం**

యలమంచిలి రవికుమార్ వైసీపీలో చేరితే టీడీపీ ఓటు బ్యాంకులో కోత పడుతుందని, ఈ ప్రభావం టీడీపీ అభ్యర్థులపై పడుతుందని టీడీపీ, వైసీపి శ్రేణులు చెప్పుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యే యలమంచిలి నాగేశ్వరరావు కుమారుడైన రవి 1985నుంచి కాంగ్రెస్‌పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. 1987లో కాంగ్రెస్ పార్టీ తరపున కార్పొరేటర్‌గా గెలుపొందిన ఆయన 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరారు. విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి గెలుపొందారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున దేవినేని రాజశేఖర్, టీడీపీ తరపున గద్దె రామ్మోహన్ పోటీచేయగా విజయం యలమంచిలినే వరించింది. 2014లో యలమంచిలి టీడీపీలో చేరారు. అప్పట్లో విజయవాడ తూర్పు నియోజకవర్గ టిక్కెట్టు వస్తుందని ఆయన ఆశించి భంగపడ్డారు. నామినేటెడ్ పోస్టు అయినా వస్తుందని ఎదురు చూసిన ఆయన నిరాశ ఎదురుకావడంతో పార్టీ మారనున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# కాలమ్

## కొంటె ప్రశ్నలు-చిలిపి సమాధానాలు

**1. పెంపుడు కోడి భయపడేది ఎప్పుడు?**
**కొత్తల్లుడు ఇంటికి వచ్చినప్పుడు....**
**2. మనకు అర్థం కాకున్నా భద్రంగా దాచుకునేది ఏది?**
**డాక్టర్ రాసిచ్చిన ప్రిస్క్రిప్షన్....**
**3. డాక్టర్ డ్రైవర్ కామెంట్ ప్లీజ్?**
**డాక్టర్ చేతిలో ఒక ప్రాణమే ఉంటే, డ్రైవర్ చేతిలో ముప్పై ప్రాణాలు ఉంటాయి.....**
**4.సన్యాసికి, సంసారికి తేడా ఏమిటి?**
**ఒకరు పులి చర్మంపై పడుకుంటారు... ఇంకొకరు పులి తోనే పడుకుంటారు**
**5.భర్తను భార్య 'మావారు' అని అంటుంది ఎందుకు?**
**మరి అప్పుడప్పుడు వార్ (యుద్ధం) జరిగేది అతని తోనే కాబట్టి...**
**6. పొలాలు అభివృద్ధి చెందితే?**
**ప్లాట్లు అవుతాయి**
**"స్వరీ" అనే పదము చాలా చిత్రంగా ఉంటుంది. మనము చెబితే మన వాళ్ళ దగ్గరౌతారు. అదే డాక్టర్ చెబితే మనవాళ్ళు మనకు దూరమౌతారు............ ప్రపంచంలో రెండు అతి ప్రమాదకరమైన మారణాయుధాలు!**
**1.భార్య కన్నీరు**
**2 పక్కింటి అమ్మాయి చిరునవ్వు!**
**మనం తినే ప్రతి మెతుకునూ భగవంతుడు నిర్ణయిస్తాడు**
**కానీ........ఆ మెతుకు.... బిర్యానీయా.. సద్దన్నమా అనేది భార్య నిర్ణయిస్తుంది.**
**ఎన్ని జీయో లాంటి నెట్వర్క్‌లు వచ్చినా ఎంత ఇంటర్నెట్ స్పీడ్ వైఫైలు, బ్రాడ్బాండ్‌లు వచ్చినా.....**
**నలుగురు ఆడవాళ్లు కూర్చొని మాట్లాడుకొంటే జరిగే డేటా ట్రాన్సఫర్ స్పీడ్ అందుకోవడం చాలా కష్టం సుమీ**

## తప్పెవరిది

హస్థిన చేసిన మోసం- ఆంధ్రా ప్రజల కదిశాపం- పరాయి వాడు చేసేది మోసం- అదే మనవాడు చేస్తే- తీరని ద్రోహం- మోసగించడం తప్పైతే - మోసపోవడం- అవివేకం- ఆత్మగౌరవానికి అర్థాలు వెతుక్కోవల్సి వస్తుంది. డబ్బులిస్తే- ఓటొస్తదని-ఓటొస్తే- సీటొస్తదని- సీటొస్తే -పదవస్తదని- పదవస్తే- పనులొస్తవని- పనులొస్తే-పైసలొస్తయని- ఆ పైసలతో ప్రజలకు పంగనామాలు పెట్టవచ్చని -నేటి రాజకీయ నాయకుల భావన.... డబ్బుతో ఓట్లు కొనే నాయకలది తప్పా?? డబ్బులు తీసుకుని ఓటేసే ఓటర్లది తప్పా?? తెలిసీ చెప్పలేని మేథావులది తప్పా? సమాజం ఎటుపోతే నాకెందుకనుకునే నేటి సాటి మధ్యతరగతి వారిది తప్పా?? తప్పెవరిది?? తప్పెవరిది???

# రాజధాని క్లాసిఫైడ్స్


### నివాస ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ :9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్:9440662699

### ఇతరములు

**తుళ్ళూరు**
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) ట్రైలర్స్
ఫోన్ 9440307123

**పి.యల్.సి.బి డెవలపర్స్**
అమరావతి రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలములు కావలసిన వారు సంప్రదించండి
ఫోన్ : 9440662699

**మందడం**
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

**వెలగపూడి**
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

**రాయపూడి**
చంద్రిక ట్రెడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు,పైపులు అమ్మబడును.
ఫోన్ : 9908073516

**రాయపూడి**
రియల్‌ఎస్టేట్ క్రయ,విక్రయాలకు సంప్రదించడం న్యూసింగపూర్ రియల్ ఎస్టేట్
ఫోన్ : 9848442436

**రాయపూడి**
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ 9848021898

### షాప్స్

**తుళ్ళూరు**
రేమాండ్స్‌ట్రైలర్స్
ఫోన్ : 9492470426

**రాయపూడి**
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

**తుళ్ళూరు**
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

**తుళ్ళూరు**
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

**తుళ్ళూరు**
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

**రాయపూడి**
ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : 9603990791

### హస్పటల్స్

**విజయవాడ**
ఆంధ్ర హస్పటల్, డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

**విజయవాడ**
ఇంధిరారావు మెడికేర్ (సెంటర్)
ఫోన్ : 9440421580

**విజయవాడ**
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

**విజయవాడ**
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి డా॥ రెహమాన్
ఫోన్:0866-2475087

**విజయవాడ**
శ్రీమానస సైకియాట్రిక్ డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

**విశాఖపట్నం**
చింతలూరు ఆయుర్వేద డా॥ విశ్వనాథ్
ఫోన్ :90329 90138

### వాణిజ్య ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

**ఐనవోలు**
రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

**గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.**
**- మేనేజర్**

ప్రకటనలకు సంప్రదించండి 9440662699




**బాబుజగ్జవన్‌రామ్ 111వ జయంతిని బాబు జగ్జీవన్‌రామ్ యువజన సమాఖ్య, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నవ్యాంధ్ర రాజధాని రాయపూడిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు టి. రత్నన్ రాజు, తోకల ఏడుకొండలు స్వామి కె. దేవునిదయ కె. దిబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.**

# ప్రేమోన్మాదం


- దాడిలో గాయపడిన రమ్య,ఆమె తల్లి, చెల్లి,
- నిందితుడు మహ్మద్ జానీ
- ప్రేమించడం లేదని యువతిపై కత్తితో దాడి
- అడ్డొచ్చిన తల్లి, చెల్లెలికి తీవ్ర గాయాలు
- గుంటూరులో కలకలం



**రాజధాని ప్రతినిధి, గుంటూరు (పట్నంబజారు):** ఇదో ఉన్మాదం... ప్రేమోన్మాదం.. తనను ప్రేమించడం లేదన్న కారణంతో వెల్డింగ్ షాపులో కూలిపని చేసే ఓయువకుడు.. ఓ డిగ్రీ విద్యార్థినిని తీవ్రంగా గాయపరిచాడు. ఏకంగా ఆ యువతి ఇంటిల్లోకి చొరబడి ఆమెతోపాటు తల్లి చెల్లెలపైనా కత్తితో దాడిచేశాడు.. యువతలోబుసలు కొడుతున్న ఉన్మాదం, విచ్చలవిడితనానికి అద్దం పట్టే ఈ పైశాచికి ఘటన గుంటూరులో కలకలం సృష్టించింది.గుంటూరు అల్లీనగర్‌కు చెందిన మహ్మద్ జానీ అలియాస్ చిన్నోడు వెల్డింగ్ దుకాణంలో పనిచేస్తున్నాడు. కొన్నాళ్లుగా యాదవబజారుకు చెందిన డిగ్రీ విద్యార్థిని కొండపల్లిరమ్య వెంటపడుతున్నాడు.. ప్రేమించమూంటూ వేదిస్తున్నాడు. ఈ విషయాన్నిఆమె కుటుంబ సభ్యులతో చెప్పింది. విషయం బయటకు పొక్కితే లేనిపోని ఇబ్బందులు వస్తాయని,ఎవరికీ చెప్పవద్దని ఆమె తల్లి శ్రీలక్ష్మి కుమార్తెను సముదాయించింది. ఈ నేపథ్యంలో ఇటీవల కళాశాలకు వెళుతున్న రమ్యను మహ్మద్ జానీ రోడ్డుపై అడ్డగించాడు. ప్రేమించకపోతే కత్తితోపొడిచి చంపుతానని బెదిరించాడు. విషయాన్ని రమ్య ఇంట్లో చెప్పటంతో అప్పటినుంచీ ఆమెను కళాశాలకు పంపడం మానేశారు. ఉదమం జానీ తన స్నేహితులు శ్రీకాంత్, రజాక్‌లను వెంటబెట్టుకొని రమ్య ఇంటికి వెళ్లాడు. నేరుగా ఇంటిలోకి చొరబడి, వెంట తెచ్చుకున్న కత్తితో రమ్యచేతులపై గాయపరిచాడు. అడ్డొచ్చిన ఆమె తల్లి, చెల్లెలు శ్రీలక్ష్మి, సౌమ్యలపైనా దాడిచేశాడు. ఫలితంగా ముగ్గురి చేతులకూ తీవ్రగాయాలయ్యాయి. ఈ దాష్టీకం అనంతరం జానీ అదే కత్తితో తన చేతులపై పొడుచుకుని అక్కడి నుంచి పరారయ్యాడు. స్థానికులు వెంటనే బాధితులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యువతి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందిత యువకులు ముగ్గురినీ పాతగుంటూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# నా జీతం వదులుకొను?

**సుబ్రహ్మణ్యం స్వామి**



**న్యూఢిల్లీ :** రాజ్యసభ సభ్యుడు, బీజేపీ నేత సుబ్రహ్మణ్యం స్వామి తన పార్లమెంటు జీతాన్ని వదులుకునేది లేదని స్పష్టం చేశారు. పార్లమెంటు సమావేశాల్లో 23 రోజులపాటు వృథా అయిందని, ఈ కాలానికి జీతం, ఇతర భత్యాలను వదులుకోవాలని వస్తున్న డిమాండ్లపై ఆయన తన పార్టీ ఎంపీలతో విభేదించారు. తాను పార్లమెంటు సమావేశాలు జరిగిన రోజుల్లో ప్రతి రోజూ పార్లమెంటుకు హాజరయ్యానని చెప్పారు. సభలో కార్యకలాపాలు జరగకపోవడం వెనుక తన తప్పేమీ లేదన్నారు.

**మా వేతనాలు వదులుకోబోం :శివసేన**

**న్యూఢిల్లీ :** పార్లమెంటు బడ్జెట్ మలివిడత సమావేశాలు కొనసాగని కారణంగా..23 రోజుల వేతనాన్ని వదులుకుంటున్నామన్న బీజేపీ నిర్ణయంపై ఎన్డీయే పక్షాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఎట్టిపరిస్థితుల్లోనూ తమ వేతనాలు వదులుకోబోవటం లేదని శివసేన స్పష్టం చేసింది. వేతనాల విషయంలో తమను సంప్రదించకుండానే నిర్ణయం తీసుకున్నారని మండిపడింది. పార్లమెంటు నిరసనలతో వాయిదా పడేందుకు ప్రభుత్వం తీరే కారణమని శివసేన విమర్శించింది. అటు ఆర్‌ఎల్‌ఎస్‌పీ చీఫ్, కేంద్ర మంత్రి ఉపేంద్ర కుష్వాహ కూడా వేతనాల విషయం తమకు తెలియదన్నారు. మరో భాగస్వామ్య పక్షమైన రాష్ట్రీయ లోక్ సమతా పార్టీ (ఆర్‌ఎల్‌ఎస్‌పీ) వేతనాలను వదులుకునే విషయం తమకు తెలియదని పేర్కొంది. బీజేపీ ఎంపీ సుబ్రమణ్య స్వామి కూడా బీజేపీ నాయకత్వం నిర్ణయంపై విభేదించారు. సభ జరగకపోవటంలో తన తప్పేమీ లేదన్నారు. కాగా, మొత్తం 400 మంది ఎన్డీయే ఎంపీ (ఉభయ సభలు) ల 23 రోజుల వేతనం రూ.3.66 కోట్లను వదులుకోనున్నట్లు కేంద్ర మంత్రి అనంత్ కుమార్ వెల్లడించారు.

# జీజీహెచ్‌లో ఉచిత గుండె మార్పిడి శస్త్రచికిత్సలు


## ఎన్టీఆర్ వైద్య సేవ పథకం జిల్లా సమన్వయకర్త వెల్లడి

**రాజధాని ప్రతినిధి గుంటూరు :** ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద అర్హులైన వారందరికీ గుంటూరు సర్వజనా సుప్రతి (జీజీహెచ్) లో గుండె మార్పిడి శస్త్రచికిత్సలు పూర్తి ఉచితంగా చేయనున్నట్లు ఆ పథకం జిల్లా సమన్వయకర్త శ్రీనివాసరావు తెలిపారు. ఇప్పటికే ముగ్గురికి ఈ శస్త్రచికిత్సలు చేసినట్లు చెప్పారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి ప్రభుత్వ, ప్రయివేటు ఆసుప్రతుల్లో 1,044 రకాల వ్యాధులకు ఉచితంగా చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. గుండె మార్పిడి శస్త్రచికిత్స అత్యంత ఖరీదైనప్పటికీ పేద రోగుల సౌకర్యార్థం దీనిని కూడా ఈ పథకంలో చేర్చినట్లు పేర్కొన్నారు. గుండె మార్పిడి శస్త్రచికిత్స అవసరమైన రోగులు సర్వజనాసుపత్రిలో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని సూచించారు.

# 'దళితుడునని గెంటేశారు

## ప్రధాన మోడీకి యూపీ బీజేపీ ఎంపీ ఫిర్యాదు

**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లోని అధికార బీజేపీకి చెందిన ఒక దళిత పార్లమెంటేరియన్ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌పై ప్రధాని నరేంద్ర మోడీకి ఫిర్యాదు చేశారు. దళితుడిని అయినందుకు తనపై సీఎం వివక్షత ప్రదర్శిస్తున్నారంటూ ఎంపీ ఛోటే లాల్ ఖర్వార్ సీఎం ఆదిత్యనాథ్‌పై సంచలన ఆరోపణలకు దిగారు. ఈ మేరకు ప్రధానికి ఆయన లేఖ రాశారు. చర్యలు తీసుకుంటామని ప్రధాని హామీ ఇచ్చారు. రాబర్ట్స్‌గంజ్ నియోజకవర్గానికి ఛోటేలాల్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎసీ, ఎస్టీ చట్టంపై సుప్రీం తీర్పును నిరసిస్తూ దళితులు చేపట్టిన భారత్ బంద్ సందర్భంగా జరిగిన ఘర్షణలలో 11 మంది మరణించిన కొన్ని రోజుల తర్వాత ఆయన ఈ ఫిర్యాదు చేశారు.



'అయ్యా... నా పేరు కున్వర్ ఛోటే లాల్ ఖర్వార్ (45). యూపీలోని రాబర్ట్స్‌గంజ్ నియోజక వర్గ ఎంపీని. నా నియోజ కవర్గంలోని సమస్యలను పరిష్కరించాలని సీఎం కార్యాలయానికి లేఖ రాశాను. బదులు లేకపోవటంతో స్వయంగా కార్యాలయానికి రెండుసార్లు వెళ్లాను. దళితుడిని అయినందుకు నన్ను లోపలికి అనుమతించలేదు. పైగా తిట్టి బయటకు గెంటేశారు. సొంత పార్టీ ప్రజాప్రతినిధికే ఇలాంటి పరిస్థితి ఎదురైతే.. ఇక ప్రజల సంగతేంటి. ప్రజాదర్బార్ పేరిట ఆయన (యోగి) చేస్తున్నదంతా డ్రామానేనా. యూపీలో దళితుల పట్ల ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తుందనటానికి ఇదే ఉదాహరణ. దీనిపై మీరు స్పందించాలి' అని లేఖలో మోడీకి విజ్ఞప్తి చేశారు. తన లేఖలో సీఎం యోగి ఆదిత్యనాథ్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మహేంద్ర నాథ్ పాండే, మరొక నాయకుడు సునీల్ బన్సల్ పేర్లను కూడా ప్రస్తావించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ జాతీయ కమిషన్‌కు కూడా ఆయన ఫిర్యాదు చేశారు. సుమారు మూడు సంవత్సరాలుగా తన నియోజకవర్గం సమీపంలోని చందౌలీ జిల్లాలోని అటవీ శాఖ విభాగం, జిల్లా పరిపాలనలో విస్తృతంగా అవినీతి ప్రబలిందని లేఖలో పేర్కొన్నారు. అంతేకాదు యోగి హయాంతో అవినీతి విపరీతంగా పెరిగిపోయిందని, పైగా ఫిర్యాదు చేసినందుకు కొందరు తనను చంపుతామంటూ బెదిరించారని ఖర్వార్ ఆరోపిస్తున్నారు.



# అంబేద్కర్ అందరివాడు

**సమసమాజం కోసం అహరహం పోరాడి, సనాతన ధర్మంకాదు సమాన ధర్మం కావాలని నినదించిన మహామేథావి డాక్టర్. అంబేద్కర్. మానవులందరికీ సమాన హక్కులుండాలని భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను ప్రవేశపెట్టారు. అయితే చాలా మంది ఆయన దళితులకు రిజర్వేషన్లు కల్పించి వారి కోసం మాత్రమే పోరాడారని అపోహపడుతుంటారు. కాని అది నిజం కాదు. ఆయన సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని కోరే రాజ్యాంగ రచన చేశారు. అయితే ఓట్లకోసం వివిధ ప్రభుత్వాలు, పార్టీల నాయకులు ఆయన జయంతి, వర్ధంతి రోజుల్లో మాత్రమే ఎస్సీ, ఎస్టీలకు వరాలు కురిపించి ప్రజల్లో ఈ విధమైన భావన కలిగించారు.**

**(ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా)**

ఇందిరాగాంధీ ప్రధానిగా ఉండగా, కేరళలోని ప్రఖ్యాత పద్మనాభ స్వామి ఆలయానికి వెళ్లారు. అర్చకులంతా మూకుమ్మడిగా అక్కడికి వచ్చి తాడు అడ్డుగా పట్టుకున్నారు. ప్రధాని కదా ప్రత్యేకంగా ఆహ్వానించడానికి ఏర్పాట్లు చేస్తున్నారని ఆమె అనుకున్నారు. అయితే అలా జరగలేదు. వితంతువులకు ఆలయం ప్రవేశంలేదని ఆమెను వారు అడ్డుకున్నారు. అదీ.. మనుధర్మశాస్త్రం. ఇలాంటి అనుభవమే ఆమెకు ఒడిశాలోని ప్రఖ్యాత జగన్నాధ ఆలయంలో జరిగింది. దీనివల్ల తెలిసేదేమంటే ఆమె ప్రసిద్ధ కాశ్మీరు బ్రాహ్మణ కుంటుంబంలో మోతీలాల్ నెహ్రూ మనుమరాలిగా పుట్టినా, ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కుమార్తె అయినా అంబేద్కర్ రాజ్యాంగం లేకపోతే ఆమె ప్రధాని అయ్యేవారు కాదు.. ఎందుకంటే మనుధర్మ శాస్త్రం ప్రకారం స్త్రీలకు స్వాతంత్ర్యం, పరిపాలనా హక్కులేదు. మనువు చెప్పిన దాని ప్రకారం విష్ణుమూర్తి ముఖం నుంచి బ్రాహ్మణుడు, భుజానుంచి క్షత్రియుడు, తొడల నుంచి వైశ్యులు, పాదాల నుంచి శూద్రులు పుట్టారు. ఈ ఫార్ములానే అధికార బీజేపీ మళ్లీ అమలు లోకి తీసుకురావాలని ప్రయత్నిస్తోంది. దీనిప్రకారం **శూద్రులకు, నిమ్నవర్గాలకు చదువు నిషేధం. పాలనా అధికారాలు లేవు. చదువు ఉండదుకాబట్టి ఉద్యోగాలు ఉండవు. దీంతో పై వర్గాలకు సేవ చేసుకుంటూ బానిస బ్రతుకులు బ్రతకాలి.** వాస్తవానికి అంబేద్కర్ అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ రాజ్యాంగం రాయకపోయినట్లయితే నరేంద్రమోడీ కూడా ప్రధాని అయ్యేవారుకాదు.. కులా ఆచారం ప్రకారం నూనె అమ్ముకుంటూ బ్రతికేవారు. మనరాష్ట్రాన్ని చూస్తే స్వాతంత్ర్యానంతరం రెండే కులాలు ఇప్పటికీ పాలన చేస్తున్నాయి. ఈ రెండు కులాలు శూద్రకులాలే అన్నది గుర్తించాల్సిన అంశం. వీరంతా అంబేద్కర్‌కు రుణపడి ఉన్నవారే..అంబేద్కర్ జనాభాలో సగం ఉన్న మహిళలకు,కార్మికులకు ఇంకా ఈ దేశంలో ఏవర్గానికైనా సమాన ప్రాతిపదికన అవకాశాలుండే విధంగా సమన్యాయం చేశారు.అయితే ఒక కులానికి అతని సేవలు పరిమితమయ్యాయని భావించడం ఆయా వర్గాల ప్రాంతాల్లో మాత్రమే ఆయన విగ్రహాలు నెలకొల్పాలని వెలివేయడం మూర్ఖత్వాన్ని వెళ్లగ్రక్కటమే అవుతుంది. సమాజం ఇలా మారడం వెనుక ప్రభుత్వాల కుయుక్తులు కూడా ఉన్నాయి. అంబేద్కర్ జయంతి,వర్ధంతికి మాత్రమే ప్రభుత్వాలకు దళితులు గుర్తుకు వస్తారు. వాళ్లకు అది చేస్తాం ఇది చేస్తాం అని కల్లబొల్లి కబుర్లు చెబుతూ బడ్జెట్‌లో అంతకేటాయించాం అంటుంటారు. వాస్తవానికి అవన్నీ దారిమళ్లుతాయి. ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఆయా వర్గాలు రిజర్వేషన్లు, కేటాయింపులు ఖర్చుచేస్తే 70 ఏళ్ల స్వాతంత్ర్యం తరువాత ఆర్థిక, సామాజిక అసమానతలు ఇంతగా ఉండేవి కావు. ప్రస్తుత నయా ప్రభుత్వాలు జాతీయ సంపద అంతా బడా కార్పొరేట్ల చేతుల్లో పెట్టడానికి తహతహ లాడుతున్నాయన్న విషయం తెలిసిందే.





**ప్రకటనల ఆర్భాటం**

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు దళితుల పట్ల వాగ్దానాలకే పరిమితం అవుతూ ఆధిపత్య వర్గాలకు దోచిపెడుతుంటారు. నిమ్నవర్గాలకు కేటాయించిన బ్యాంకు రుణాలను చాలా మంది ప్రజాప్రతినిధులు ఆయా వర్గాల ప్రజల పేరుతో వారికి తెలియకుండానే రుణాలు పొంది, పరిశ్రమలు, ట్రావెల్ సంస్థలు నడుపుతున్నారన్న కథనాలు ఉన్నాయి. బడ్జెట్‌ను దారి మళ్లిచడం ఈ మధ్యకాలంలో మామూలయిపోయింది. నడిచేది ప్రజాస్వామ్య ప్రభుత్వాలే అయినప్పటికీ లబ్ధి పొందుతోంది మాత్రం నాయకులే.


కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడ్డాక దళితులు, మైనార్టీల పట్ల వివక్ష, దాడులు పెచ్చరిల్లాయి. భద్రత కరువైంది. ఇది ప్రపంచవ్యాప్తంగా తెలిసిన నిజం. అయనా ఎస్సీ,ఎస్టీ చట్టాలను నీరుకారుస్తున్నారు. మార్చి 20న ఎస్సీ, ఎస్టీ చట్టాలను సడలిస్తూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై దళితులు శాంతియుతంగా భారత్ బంద్ చేపడితే హిందూ మతోన్మాది రాజాసింగ్ చౌహాన్ తుపాకీతో ఆరుగురిని కాల్చిచంపడం సీసీ కెమేరాలు బహిర్గతం చేశాయి. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం, అత్యున్నత న్యాయస్థానం ఇంకా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ బిల్లు దుర్వినియోగం అవుతోందని చెప్పడం ఎంతవరకు సబబు ? రాజస్థాన్‌లో 5 వేల మంది రాజస్థాన్‌లోని మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే భరోసి లాల్ జవేద్, సిట్టింగ్ ఎమ్మెల్యే రాజ్‌కుమార్ జాతవ్ ఇళ్లను తగలబెట్టారు. ఎమ్మెల్యేల ఇంటికే భద్రత లేనప్పుడు సామాన్య దళితుల సంగతేంటని ప్రశ్నించినా ప్రభుత్వం నోరు విప్పడం లేదు.

ఈ ఏడాది జనవరి 1న కోరేగావ్‌లో శాంతియుతంగా జరుపుతున్న దళితుల పండుగలో హింసను ప్రేరేపించిన వ్యక్తిని ఇంకా అరెస్టు చేయనేలేదు. ఇలా దేశవ్యాప్తంగా చూస్తే ఎన్నో దౌర్జన్య కాండలు, హత్యలు, దళిత మహిళలపై అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. వాటిని కనీసం నమోదు చేసేవారు కూడా ఉండరు, చాలా చోట్ల బాధితులనే నిందితులుగా, దోషులుగా నిలబెడుతున్నారు. వీటిని నిలువరించాల్సిన ప్రభుత్వాలు ధనవంతులు, భూస్వాములు, పారిశ్రామిక వేత్తల పక్కన నిలబడి దేశంలో 80శాతం ప్రజలను అణగదొక్కటమే కాకుండా నిమ్నవర్గాలు చట్టాలను దుర్వినియోగం చేస్తున్నారని బొంకుతున్నాయి. రెండు, మూడుశాతం ఉన్న ప్రజలు దశాబ్దాల తరబడి ప్రజల్లో కులమత ప్రాంతీయ బేధాలు సృష్టించి తమ పదవులను కాపాడుకుంటున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో కూడా రాష్ట్రంలో అధికస్థాయిలోనే దళితులపై దౌర్జన్యకాండలు చెలరేగాయి. ఇంతవరకూ వాటిపై సరైన నివేదికకాని, కేసుల నమోదు కాని జరగలేదు సరికదా ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి నిమ్నవర్గాల ఆందోళల అణిచివేతకు పాల్పడింది. పెదగొట్టిపాడు,నక్కల దిన్నె, జెర్రిపోతుల పాడు, దేవరపల్లి, గరగపర్రులు అందుకు తాజా ఉదాహరణలుగా నిలుస్తాయి.

అంబేద్కర్‌కు మేమిచ్చిన గౌరవమర్యాదలు ఏ ప్రభుత్వం ఇవ్వలేదని చెబుతున్న ప్రధాని మోడీ హయాంలోనే ఉనాతో సహా అనేక ఉదంతాలు జరిగాయని గుర్తుంచుకోవాలి. చనిపోయిన ఆవు చర్మాన్ని ఒలిచిన దళిత యువకులపై అగ్రవర్ణాలు జరిపిన దాష్టికాన్ని పత్రికలు, సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయం తెలిసిందే. ఈఏడాది మొదటిలో కేంద్రంలోని అన్నిసంస్థల్లో ఐదేళ్లుగా ఖాళీగా ఎస్సీ,ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను వెల్లడించాలని కేంద్రం నోటిఫికేషన్లు జారీ చేస్తూ **ఐదేళ్లకు మించి ఖాళీగా ఉన్న బ్యాక్‌లాక్ పోస్టులను రద్దు చేస్తూ, వాటిని ఓపెన్ కేటగిరిలో భర్తీ చేయాలని ఆదేశించింది.** దీంతో వేలాది ఉద్యోగాలు దళితులకు అందకుండా పోయాయి. 2008 నాటికి 25,522 బ్యాక్‌లాగ్ పోస్టులు ఉండగా, బీసీలకు 11,797 ఉద్యోగాలు ఉన్నాయి. హోంశాఖలో 3,393, రెవెన్యూలో 2,988, ఆర్థికశాఖలో 1,425, రక్షణశాఖలో 1,268 పోస్టులను భర్తీ చేయకుండా కేంద్రం తొక్కిపట్టి ఉంచింది. 2012 నాటికే బ్యాక్‌లాగ్‌పోస్టుల్లో 74 శాతం భర్తీ చేయాలని లక్ష్యం చేసుకొని 64 శాతం ఉద్యోగాలు కల్పించారు.





1988లో ఆర్ఎస్ ఎస్ సామాన్య కార్యకర్తగా మోడీ

**సాక్షాత్తూ ప్రధాని మోడీని గుజరాత్ అల్లర్లవిషయంపై విలేకరులు ప్రస్తావించగా, కుక్కపిల్లలు కారు కిందపడితే బాధగానే ఉంటుందన్నారు. ఇది దేనికి సంకేతం...? సాటి మనిష్యులను కుక్కపిల్లలతో పోల్చడం సరైదేనా ? మన ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎవరైనా ఎస్సీఎస్టీ కులాల్లో పుట్టాలని కోరుకుంటారా ? అని అన్నారు. మరో మంత్రిగారు ఎస్సీ, ఎస్టీలు చదువుకోరు, శుభ్రంగా ఉండరు అని తీసివేతగా మాట్లాడారు. మహారాష్ట్రకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే రవీంద్ర చవాన్ దళితులను పందులతో పోల్చారు. వీరంతా ప్రజాప్రతినిధులు .. అసలు ప్రజల పట్ల సమాన భావనే లేని ముఖ్యమంత్రులు, మంత్రులు ఉండటం మన దౌర్భాగ్యం. వారికి మనసొమ్ములతో భోగభాగ్యాలు కల్పిస్తున్నాం...వీరిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన కోర్టులు ఎస్సీ, ఎస్టీ దుర్వినియోగం అవుతోందని బాధపడిపోవడం కొసమెరుపు.**

ఏది ఏమైనా అణగారిన వర్గాలపై ఉక్కుపాదం మోపాలని చూస్తే..ప్రజలు, ప్రజాసంఘాలు, మేధావులు తిరుగబడతారు.. తిరుగుబాటు.. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తుంది... శాంత్రి భద్రతలు లేని ఏ రాష్ట్రం, ఏ దేశం అభివృద్ధి చెందదు..

**– బోస్**

# 'కర్ణాటక' ఎన్నికలకు వాస్తు భయం!

- అసెంబ్లీ ఎన్నికల తేదీలపై రాజకీయ నేతల్లో అసంతృప్తి
- శనివారం ఓటింగ్... అమావార్య నాడు కౌంటింగ్!

**బెంగళూరు :** జ్యోతిషశాస్త్రంపై అవగాహన లేకుండా గ్రహాల అనుకూలతలను పట్టించుకోకుండా వాస్తు పట్టింపులు లేకుండా అసెంబ్లీ ఎన్నికల తేదీలను ప్రకటించారంటూ కన్నడ లీడర్లు తమ అసంతృప్తిని వెళ్ల గక్కుతున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు శనివారం (మే 12 రోజు జరుగనున్నాయి. ఓట్ల లెక్కింపు (మే 15 అమావాస్యనాడు చేపట్టనున్నారు. ఈ తేదీలు వాస్తు, గ్రహాల అనుకూలతపరంగా చూస్తే మంచిరోజులు కావని, దుశ్శకునానికి సూచికలని రాజకీయ నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. కొత్తవారి పరిస్థితి ఎలా ఉన్నా సిట్టింగ్ ఎమ్మెల్యేలు మాత్రం భయాందోళనకు గురవుతున్నారు. జ్యోతిషశాస్త్రంపై అపారమైన నమ్మకం కలిగిన మాజీ ప్రధానమంత్రి, జేడీఎస్ అధినేత హెడీ దేవెగౌడ ఇప్పటికే తమ పార్టీ అవకాశాలను దెబ్బ తీసే దుష్టశక్తులను నియంత్రించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు తెలిసింది. కాగా ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య వాస్తు, గ్రహబలాలను నమ్మకపోయినా ఆయన భార్య పార్వతి సిద్ధరామయ్య మాత్రం మతపరమైన విషయాల్లో పూర్తి నియమ నిష్ఠలతో ఉంటారు. భర్త, కుమారుడి శ్రేయస్సు కోరి ఆమె ఇప్పటికే ప్రత్యేక పూజా క్రతువులను ప్రారంభించారు. బీజేపీ సీఎం అభ్యర్థి బీఎస్ యడ్యూరప్పకు జ్యోతిషంపై అపారమైన నమ్మకం. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేతబడికి వ్యతిరేకంగా పూజలు చేయించి వార్తల్లో నిలిచారు.



**నాగా సాధవుల వద్ద దీవెనలు..**

కొన్ని నెలల కిందట యడ్యూరప్ప నాగా సాధువులను బెంగళూరులోని ఆయన నివాసానికి తీసుకువచ్చారు. స్థానికంగా ఉన్న నమ్మకాల ప్రకారం నాగా సాధువుల పాదాలను తాకిన వారికి రాజకీయంగా తిరుగుండదని భావిస్తారు. వారి దీవెనలను పొంది రాజకీయంగా ఉన్నత స్థానాన్ని అందుకోవాలనే యడ్డీ వారిని తీసుకొచ్చారని పుకార్లు వినిపించాయి. కాగా ఆలయాలకు సంబంధించిన జెండాలను (ముక్తి ధ్వజం) వేలంలో కొనుగోలు చేస్తే తమ అదృష్టం మారుతుందని కొందరు భావిస్తున్నారు. ఛిత్రదుర్గ లోని తిప్పెరుద్రస్వామి ఆలయ ముక్తి ధ్వజాన్ని ఓ నాయకుడు రూ.72 లక్షలకు దక్కించుకోవడం గమనార్హం.

# లండన్ కాలేజీలో 'హింగ్లీష్' కోర్సు

**లండన్ :** గ్లామర్ క్వీన్ శ్రీదేవి నటించిన ఇంగ్లీష్– వింగ్లీష్ సినిమా చూశారా ? దానిలో హిందీకలసిన ఇంగ్లీషును ఆమె ఉపయోగిస్తారు. దీన్ని ప్రేక్షకులంతా నవ్వుకుంటూ ఎంజాయ్ చేస్తారు. ఈ సినిమాను స్ఫూర్తిగా తీసుకున్న లండన్ కాలేజీ హింగ్లీష్ పేరుతో కొత్తభాషను పరిచయం చేసింది.

లండన్‌లోని భారతీయ వర్గాల్లో దీనిపట్ల విపరీతమైన క్రేజ్ ఏర్పడటంతో దీన్ని అవకాశంగా మలచుకొని గతేడాది ప్రవేశపెట్టిన హింగ్లీష్ కోర్సును మరింతగా విస్తరించడానికి ప్రయత్నిస్తోంది. భారతీయ కంపెనీల్లో పనిచేసేందుకు ఈ భాష చాలా ఉపయోగపడుతోందని విద్యార్థులు భావిస్తున్నారన్నారు. ఇందుకోసం ఈ కోర్సు పూర్తి చేసిన వారిని దీనిపై అభిప్రాయాలు అడుగుతున్నారని, ప్రోగ్రామర్ అధిపతి జేమ్స్ వాటర్స్ వెల్లడించారు. 2017 నవంబరు నుంచి ఈ కోర్సును ప్రవేశపెట్టారు. యూకేలో ఈ భాషద్వారా వ్యాపారాల్లో లాభాలు ఆర్జించవచ్చని, దీని ద్వారా భారత సంస్కృతికి చెందిన ముఖ్యాంశాలు, ప్రకటనలు, సినిమాలు, వార్తా పత్రికలు రూపొందించవచ్చన్నారు.

భారతీయులు చూస్తున్న సినిమాలు,వాటి పేర్లు, సన్నివేశాలు, పాటలు అన్నీ హింగ్లీషులో ఉంటున్నాయని ఉపాధ్యాయుడు విరాజ్‌షా అన్నారు. ప్రథమంగా 18 మంది విద్యార్థులకు దీనిలో తర్ఫీదు నిచ్చామని 2018–19ల్లో ఈ భాషను మరింత విస్తృతం చేస్తామని హంప్‌షయర్‌లోని పోర్ట్స్‌మౌత్ కాలేజీ వెల్లడించింది. బ్రెక్సిట్ కారణంగా యూరోపియన్ యూనియన్ నుంచి వెళ్లిపోయే యువతకు దీనిద్వారా ఉద్యోగ అవకాశాలు ఎక్కువవుతున్నాయని డిప్యూటీ ప్రిన్సిపల్ సైమన్ బర్రిబల్ తెలిపారు. హిందీ కంటే హింగ్లీష్‌నేర్చుకోవడం చాలా సులభమని, సంప్రదాయ హిందీదేవనాగరి లిపిలో ఉండి రోమన్ సంఖ్యలు ఉంటాయన్నారు. హిందీ ఇంగ్లీషు కలసిన భాషలో ప్రిపోన్ అంటే ముందుకు తీసుకురావడం, ఎయిర్‌దాష్ అంటే హడావుడిగా మరొక చోటికి వెళ్లడం, టైమ్‌పాస్ అంటే సమయం గడపడం అని అర్థాలు వస్తాయన్నారు.



**పెనమలూరు మండలం కానూరు గ్రామంలో పార్టీ పిలుపు మేరకు విభజన హామీలను అమలు చేయాలని కోరుతూ ,మైనారిటీ నాయకులు మొహమ్మద్ సిద్ధిక్, గారి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ జరిగింది ఈర్యాలీ లో కార్యకర్తలు నల్ల బ్యాడ్జ్ లు ధరించి ప్లకార్డులతో హామీలను అమలు చేయాలని కేంద్రం పై దుమ్మెత్తిపోశారు ఈకార్యక్రమంలో మండల పార్టి అధ్యక్షుడు అనుమోలు ప్రభాకర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు దోనెపూడి రవి కిరణ్, దుర్గ గుడి పాలక మండలి సభ్యులు వెలగపూడి శంకర్ బాబు, వైఎస్ ప్రెసిడెంట్ లతీఫ్, బన్నీ, అంగిరేకుల మురళి, కొండ, కొల్లిపర శ్రీహరి, రహమాన్, రఫీ, ఇనాయతుళ్ళ, ఇక్బాల్, తదితరులు హాజరయ్యారు**




మ్యాట్ లాబ్ యాన్సిస్ వర్క్ షాప్ ప్రారంభించిన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్

# కొత్త ఆవిష్కరణలకు విఐటీ వేదిక

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో నెలకొల్పిన ప్రతిష్టాత్మక యూనివర్సిటీ విఐటీ ఏపీ లో రెండు రోజుల పాటు జరుగుతున్న "మ్యాట్ లాబ్ యాన్సిస్ నేషనల్ వర్క్ షాప్‌ను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. పలు రాష్ట్రాల నుంచి ఈ వర్క్ షాప్ లో పాల్గొన్న ప్రొఫెసర్లు , రీసెర్చ్ స్కాలర్లు ఉద్దేశించి మాట్లాడిన వైస్ చాన్సలర్ నిరంతరం నూతన పరిశోధనాత్మక విద్యా విధానాలతో అభివృద్ధి చెందాలని, విఐటీ–ఏపీ దీనిలో చాలా ముందు ఉందని తద్వారా అమరావతి పేరు ప్రపంచ వ్యాప్తం అవుతుందన్నారు. విఐటీ–ఏపీ రిజిస్ట్రార్ డాక్టర్ సిఎల్వీ శివకుమార్ మాట్లాడుతూ విఐటీ–ఏపీ ద్వారా కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవటానికి వివిధ రాష్ట్రాల నుంచి ప్రొఫెసర్లు అమరావతికి రావటం మంచి పరిణామం అని అన్నారు ,ఈ కార్యక్రమంలో విఐటీ–ఏపీ మ్యాథ్స్ డిపార్ట్ మెంట్ హెచ్.వో.డి డాక్టర్ శంతన్ మండల్ , మ్యాథ్స్ రీసెర్చ్ డిపార్ట్ మెంట్ హెచ్.వో.డి డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

Printed & Published by Shri Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor Shri Pattan Hussain Khan. RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699, Email : info@rajadhanivartalu.com